# నెల్లూరులో బ్రహ్మచారిణి శారద

ఎవరేమనుకున్నా అనుకోనకపోయినా ఈదేశంలో 'భక్తిరసం తెప్పలుగా పారుచున్నది' ప్రవహిస్తూం'దన్న కవివాక్కు మాత్రం అక్షరాలా నిజం. కాదని ఎవరైనాఅంటే, పుట్టగొడుగులమాదిరి పుట్టుకొస్తున్న బాబాలు, స్వాములే ప్రత్యక్ష సాక్ష్యం. కాషాయగుడ్డ కనిపిస్తేచాలు, సాగిలపడి దణ్ణం పెడ్తేస్తాం మనం. బాబాలు, స్వాములు, అమ్మలమీద ఈగ వాలనివ్వకుండా విరూపాక్షులు వీరి, కాలు కిందనివ్వకుండా వట్టు తివాచీలుపరచి, వాళ్ళిచ్చిన యింత పాపటలూసిదే మహా ప్రసాదమని, మోకాళ్ళ తైర్థపానపోర్లని నమ్మకపడి, వారిని భజించి తరించే అమాయక జనంమనం.

అట్టాంటి మహాత్ములు తాయెత్తులు చమక్కులు 'తిమిక్కు'లూ ఏమీచేనివారిని, కేవలం ఆధ్యాత్మిక చింతనతో గీతాజ్ఞానా ప్రబోధం చేసేవారిని, ఏ ఆడంబరాలు ఆర్భాటాలు లేకుండా ఆధ్యాత్మిక జీవితం గడిపేవారిని కూడా మనం గౌరవిస్తాం; వారు చెప్పింది వింటాం–ఆచరణమాట అటుంచండి.

మరి చిన్మయమిషన్‌వంటి ప్రఖ్యాత సంస్థ ప్రతినిధి, ప్రబోధకురాలు అయిన బ్రహ్మచారిణి శారదాదేవిగార్ని నెల్లూరు చిన్మయామిషన్‌వారు ఆహ్వానించి, 12 తేది మొదలు 21 తేదివారా టౌనుహాలావర ణంలో 'గీత జ్ఞానాయజ్ఞం' ఏర్పాటుచేస్తే,



జనం విసుగన్నదిలేకుండా ఆపదిరోజులూ చెవులప్పగించడంలో వింతేముంది? జ్ఞాన యజ్ఞం అంటే హోమం గీమం మంత్రాలు చింతకాయలూ ఏమీ వుండవు. జ్ఞానప్రబోధాన్ని జ్ఞానయజ్ఞంగా వ్యవహరించడం చిన్మయ మిషన్‌వారి సంప్రదాయం.

ప్రతి ఉదయం శ్రీనోవాసపుత్రుమీద, సాయంకాలం భగవద్గీత సప్తమాధ్యాయం గూర్చి శారదాదేవి పిట్టకథలతో, ఉపమానాలతో, హరికథమాదిరి ప్రసంగించింది. చక్కగా పాడుతుంది ఆ భగవద్గీత శ్లోకాలను ప్రేక్షకులచేత బృందగానంగా పాడించి, భజనలు చేయించి, తర్వాత తెలుగులో అనర్గళంగా ఉపన్యసిస్తుంది. ఆమెని బందరులు పూర్వాశ్రమంలో లాయరట.

టౌనుహాల్లోనేగాక, ఒకరోజు ఉదయం సెంట్రల్‌ప్యాంకు మిద్దెమీద, 'దేవుడున్నాడా?' అనే విషయంగూర్చి ఇంగ్లీషులో ప్రసంగించింది. మరొకరోజు వేణుగోపాలస్వామి దేవస్థానంలో రాధామాధవ మధురభక్తిగూర్చి ఉపన్యసించింది.

ఈ పదిరోజుల యజ్ఞాన్ని చిన్మయ మిషన్‌పక్షంగా శ్రీ పి.బి. సుబ్బారెడ్డి, శ్రీ నారాయణరెడ్డి తదితరులు నిర్వహించారు; మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఆయాదినంగాఇక్కడలా భరించారట.

మొత్తంమీద శారదమ్మ వేదాంతోపన్యాసాలు సామాన్య జనాన్నికూడా బాగా రంజింపచేశాయి.

---

# శివారెడ్డి

## ఆడవారికి గేదెలు

ఎక్కడబాల్కా యింతటి
చక్కని యేర్పాట్లు ఆంధ్రసామ్రాజ్యంలో
వొక్కొక ఆడకూతురు
కొక్కొక్క గేదంట మనము
హుందాతనమూ!

గొడ్డుగోదయిస్తె గడ్డిగాదాల్లె?
నున్నపొట్టిలక్క? వున్నదానై
కాస్తాగూస్తో యిచ్చి కంటారజూతంది,
పట్టి ఆడవార్ని పైకిదేండి!

పిల్లికూనలిచ్చి పెంచమన్నారంట
రాయలోరు, వెర్రరావు! మునుపు.
అవరిత్ర జ్ఞాపకానికొసూవుంది
నాటుకోటికి నాకు నవ్వుగుంది!

ముఖ్యమంత్రిగారు! ముత్తైదులను బిల్చి
పట్టుచీర రవిక కట్టబెడితె
బయట యింటిపేరు, బజ్జిల్ని గాజుల్ని
యిచ్చినుటుములేదు వేస్తు కబ్బు!

పాతి అవసరమ్ము ఫస్టాసు యూస్కుము
మేతకెవ్వరిదెరు? మేపెదెవరు?
యింతపాటుబడరు యూకాలపాడోరు
పేదజూసుకోరు పెంగాడవ!

చెల్లి యిందిరమ్మ సింహాసనంబెక్కి
కొద్దికాలమైంది కొంరదట్టి,
ఆడమాసిరెంత అంతస్తు వెలిగింది
యింతలోనె, మనక యిందియాక!

ముదిరినాయి కాల ముందుకొస్తదవ్వ
ఆడవారు, ప్రగతి ఎందుకోరు
అందుకొటుగాదు ఆధ్యన్నతికిరారు
యిందియాకు మోక్షమింకలేదు!

### తర్ఫీఫారం ఇంగ్లీషు

తాముజూదివారు? తర్ఫీఫారంబెట్టు
యింగిలీషు, బిడ్డలెవరుగూడ
పాసుగారు బోర్డుపై రాతిమాపిస్తె
కాపిగొడ్తెరవ్వ కర్మబబ్బు!

అలవిగాకపోతె, అర్థమవ్వకపోతె
చేసెదేంది? యెట్టిపాసయేది
అడ్డదార్ని బోక? అధికార్లగుర్తింప,
కంఠశోషనాది కాకపోవ!

ఆంగ్లభాష యెదుకంటార వొకవైపు
మరొకవైపు కైపు మరొకచుట్టు
తిప్పుకారు, ప్రజల దప్పుట్టుదడకారు
వున్నమాటజెపితె వురుముతార!

### రుక్మిణీసత్యభామలు

నీమరెవరా రుక్మిణీసత్యభామల్ని
తన్నరించిరంట కలవుడీరు
పట్టిపెళ్ళిరంట, పొట్లాడదమిటి తా
చొక్కముంతకల్లు, వాలగదేంటి?

కన్నతల్లిలోని కాసేపుడుంబమ్ము,
తండ్రిజస్తె కొంతతడవు దింత,
రొక్కబోతి చేస్తె బ్రతికేటికష్టమ్ము
వెంక్కగిరికి గొప్పవెంత లోటు!

### కోడూరు శీనయ్య

కొడ్డుపైకు రెమ్మ కొన్నాళ్ళ బిగ్రాంతి
తీసుకోని పదనలూసుకోని
మళ్ళి రాజకీయ మల్లయుద్ధంలోకి
వురకసాగినాడు వుక్కపిడుగు

కుదటబడదు మనసు కోడూరు సుపుత్ర
రక్తిగట్టలోదు రాజకీయం
మనసుమాన్పుకోక మడిగట్టుకూర్చుకు
వచ్చె తిరిగి రాష్ట్ర వదులకోక!

---

## వెంకటగిరిరాజా

(మొదటిపేజీ తరువ)

వ్యాక్య. ఇందులో పెద్దవాడైన శ్రీ వి. వి. జె. యాచేంద్ర మాజీ ఎం. ఎల్. సి. కావడమేకాదు, ఈ దాడి సమయంలో ఎం ఎల్ సి టిక్కెట్ ప్రయత్నంలో నిమగ్నులై వుండినారంటారు. ఇప్పుడు ఈ సోదాలో అపకటిత గుప్తసంపద ఏదైనా బయటపడకమానటూ సంభవిస్తే, రాజాగారు ఏపదవిని ఆశించడానికి అవకాశం లేదుగదా! చీకటివర్య్బు, గుప్తసంపద ఈ రోజుల్లో శాపమే!

---


# నూతన ఫక్కీలో, నూతన దృక్పథముతో, నూతన వసతులతో

## వాకాడు విద్యాసంస్థలను

ఈ సంవత్సరమునుండి నిర్వహించుచున్నామని తెలుపుటకు సంతోషించుచున్నాము.
చేరగోరు విద్యార్థుల తల్లిదండ్రులనుండి వెంటనే దరఖాస్తులు పంపగోరుచున్నాము.

★ 5 సంవత్సరములనుండి 10 సంవత్సరముల లోపు పిల్లలకు ప్రత్యేక వసతి, ప్రత్యేక శ్రద్ధ– నర్సరీపాఠశాల
★ ఆరవ తరగతినుండి పదవ తరగతివరకు ప్రత్యేక ట్యూషన్. ★ గుడ్డు వగైరాలతో పుష్టికరమైన భోజనం
★ క్రమశిక్షణమీద ప్రత్యేక నిఘా ★ తల్లిదండ్రుల సంవత్సర ఆదాయము ఆధారంగా కుల, మత, విచక్షణ లేకుండా చేర్చుకొనెదరు ★ ప్రత్యేక వైద్య సదుపాయము.

పై వసతులు కొంతవరకు ఇంతకు మునుపున్నా ఈ సంవత్సరమునుండి అధికంగ ఖర్చుచేసి శ్రద్ధవహించాలని మేనేజిమెంటు నిర్ణయించినందున ప్రతి పేద కుటుంబములోని విద్యార్థికి కలిగినవారి బిడ్డతోపాటు సమానంగ విద్యాబుద్ధులు నేర్ప వాకాడు విద్యాసంస్థలు నిర్ణయించినాయని తెలుపడానికి సంతోషించుచున్నాము. హరిజన గిరిజన అనాథ విద్యార్థులకు మొదట అవకాశమివ్వబడును. యీ అవకాశాన్ని ఉపయోగించుకొని అర్హతకలిగిన విద్యార్థులు జూన్‌నెల 5 వ తేది లోపల దరఖాస్తులు పంపగోరుచున్నాము. ఇందు సెలక్టయిన విద్యార్థులను 15—6—76 వ తేది చేర్చుకొందురు.

విద్యార్థులను క్రమశిక్షణతో, సేవాసంకల్పముతో నడుపగల విద్యావంతులైన
స్త్రీ పురుషులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

★

ఇట్లు,
నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి
ప్రెసిడెంటు
హరిజన విద్యార్థి పుద్ధారక సంఘము
వాకాడు : నెల్లూరుజిల్లా.

వాకాడు
తే 17-5-76 ది


Edited. Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press. 170, Thipparajuvari Street, Nellore (A. P.)